RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

05-02-2026
గురువారం, హైదరాబాద్


సంపుటి: 03 । సంచిక: 310
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com



## మణిపూర్ సీఎంగా ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం

## కాంగ్రెస్‌కు



# ఎదురే లేదు

## విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

- సన్న బియ్యం వచ్చిన కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలి
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు
- ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లను పేదలకు ఇస్తాం
- రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి
- రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం
- మీ జాతికే ఆయన 'జాతిపిత' ప్రజలకు కాదు..
- కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు
- నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ లకు డిపాజిట్లు కూడా రావని సీఎం రేవంత్ రెడ్డిజోస్యం చెప్పారు. ఇవాళ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పర్యటనలో భాగంగా గూడూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేసి, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా వివక్ష చూపడం లేదన్నారు.

## పాతబస్తీ మెట్రోపై హైకోర్టు కీలక ఆదేశం

- చారిత్రక కట్టడాల రక్షణపై కీలక విచారణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కుదిరిన ఒప్పందాలేవి?
- మూడు వారాల్లో అఫిడవిట్ సమర్పించాలి



## ప్రధాని మోడీకి ఆ ధైర్యం లేదు

- నరవాణే రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని ఆయనకు అందిస్తాను
- దేశ ప్రజలకు నిజం తెలియాలంటే ఆయన దీన్ని చదవాలి
- లడఖ్ వాస్తవ పరిస్థితులకు ఇది నిదర్శన: రాహుల్ గాంధీ



## సనాతన ధర్మంపై దాడులు సహించం

### అవినీతి, కమీషన్ల కోసమే కాంగ్రెస్ పాలన

- రుణమాఫీ, రైతు భరోసా ఏమైంది?
- తెలంగాణ అభివృద్ధికి మోడీ పెద్దపీట
- రాష్ట్రానికి మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు
- నితిన్ నబీబ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, దీక్షప్రభ:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కమీషన్ల పాలన సాగిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీబ్ ధ్వజమెత్తారు. ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సమ్మేళనంలో నితిన్ నబీబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ నబీబ్ రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగాలన్నా, పెండింగ్ బిల్లులు మంజూరు కావాలన్నా

మిగతా 2లో...



## చందాలకి.. దందాలకి ఇక సెలవు


- అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని అసమర్థులు
- వార్డుల్లోకి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలి
- ప్రజలే ఒక విప్లవంలా కదిలి హస్తం గుర్తుకు ఓటు వేసి విపక్షాల అడ్రస్ గల్లంతు చేస్తారు: మంత్రి పొంగులేటి



## హైడ్రా కమిషనర్‌తో ఇక నేరుగా ఫోన్‌ఇన్

శనివారం ఫిర్యాదు చేస్తే చాలు, యాక్షన్ మొదలు!

040-29565750, 040-29565759 నంబర్లు ప్రకటన



## సమ్మక్కసాగర్ ముంపుపై ఛత్తీస్‌గఢ్ అప్రమత్తం

- సర్వే నిధుల కోసం తెలంగాణకు లేఖ
- సమ్మక్కసాగర్ బ్యాక్‌వాటర్ వివాదం
- సర్వే నివేదిక తర్వాతే తదుపరి అనుమతులు

## డిజిటల్ దిశగా తెలంగాణ

రాష్ట్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 12.10 లక్షల మంది లబ్ధిదారులు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్' పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం డిజిటల్ సాధికారత దిశగా అడుగులు వేస్తోంది.



## టెలిఫోన్ ట్యాపింగ్ లో సంచలనం, ప్రణీత్ రావుకు డిమోషన్



టెలిఫోన్ ట్యాపింగ్ లో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. డీఎస్పీ హోదా రద్దుచేస్తు ఇన్‌స్పెక్టర్ గా డిమోట్ చేసింది.

తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పార్టీ మారినట్లు దాఖలైన పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారు. ఆయన పార్టీ ఫిరాయించినట్లు తగిన ఆధారాల్లేవంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా విచారించిన స్పీకర్ కొట్టేశారు.



# ఇద్దరికీ స్పీకర్ క్లీన్ చిట్!?

### దానం, కడియంసైతం సేఫ్!

- నాగేందర్, శ్రీహరి పిటిషన్లు మాత్రమే పెండింగ్‌లో
- తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు ఊరట
- ఆయన పార్టీ ఫిరాయించినట్లు ఆధారాల్లేవ్
- స్పీకర్ ప్రసాద్ కుమార్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్, దీక్షప్రభ:**

తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పార్టీ మారినట్లు దాఖలైన పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారు. ఆయన పార్టీ ఫిరాయించినట్లు తగిన ఆధారాల్లేవంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా విచారించిన స్పీకర్ కొట్టేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి మొత్తం 10 మంది పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ బీఆర్ఎస్ తెలంగాణ స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు

మిగతా 2లో...



## ఎబిఎన్ రాధాకృష్ణకు ఏపీ హైకోర్టులో షాక్

- విశాఖ భూముల కేటాయింపుపై హైకోర్టు ఆగ్రహం.. నోటీసులు జారీ
- సుమారు రూ.100 కోట్ల విలువైన ఈ భూమిని ధారాదత్తం చేశారని పిటిషన్
- విచారణ చేపట్టిన ధర్మాసనం .. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ

## డిజిటల్ దిశగా తెలంగాణ..

**హైదరాబాద్, దీక్షప్రభ:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్' పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం డిజిటల్ సాధికారత దిశగా అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు సాంకేతికతను చేరువ చేసే లక్ష్యంతో సాగుతున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పొందుతున్నారు. ఇటీవలే పార్లమెంట్‌లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ పథకానికి సంబంధించిన గణాంకాలను వెల్లడించారు.తెలంగాణలో ఇప్పటివరకు 14,56,226 మంది ఈ పథకం కింద తమ పేర్లను నమోదు చేసుకోగా, వారిలో 12,10,448 మంది విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణలో మహిళల భాగస్వామ్యం ఆశాజనకంగా ఉంది. మొత్తం 8,90,182 మంది మహిళలు నమోదు చేసుకోగా, వారిలో 7,63,651 మంది డిజిటల్ అక్షరాస్యతను సాధించారు. పురుషుల విషయానికి వస్తే 5,60,022 మంది నమోదు కాగా, 4,46,777 మంది కోర్సును పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన లబ్ధిదారులు ఇప్పుడు సొంతంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుంటూ, డిజిటల్ లావాదేవీలను సులభంగా నిర్వహించగలుగుతున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే ఇప్పటివరకు 6.39 కోట్ల మందికి ఈ పథకం ద్వారా శిక్షణ అందించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న డిజిటల్ అంతరాన్ని తగ్గించడంలో పీఎంజీ దిశ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్ల వాడకం నుంచి ప్రభుత్వ ఈసేవలను పొందడం వరకు ఈ శిక్షణ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడుతోంది. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో నమోదవుతున్న ఈ పురోగతి, భవిష్యత్తులో పూర్తిస్థాయి డిజిటల్ సమాజ నిర్మాణానికి బలమైన పునాదిగా మారుతోంది.

## ప్రధాని మోడీకి ఆ ధైర్యం లేదు"..

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** లోక్‌సభ వేదికగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ "ప్రధాని మోడీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ భవనం ముందు ఆయన మీడియాలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై మరోసారి ఘాటు విమర్శలు చేశారు. 2020లో లడక్ సరిహద్దుల్లో చైనాతో జరిగిన సైనిక ఘర్షణల సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ తన బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' అనే అముద్రిత పుస్తకంలోని అంశాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్.. "ప్రధానికి ఈరోజు లోక్‌సభకు వచ్చే ధైర్యం లేదని తాను భావిస్తున్నానని అన్నారు. ఒకవేళ ప్రధాని సభకు వస్తే.. నేను స్వయంగా వెళ్లి మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని ఆయనకు అందిస్తాను. దేశ ప్రజలకు నిజం తెలియాలంటే ఆయన దీన్ని చదవాలి" అని సవాల్ విసిరారు. ఈ పుస్తకం ఉనికిలో లేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, స్పీకర్ అంటున్నారని, కానీ లడఖ్ వాస్తవ పరిస్థితులకు ఇది నిదర్శనమని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే తన సర్వీస్‌లోని జ్ఞాపకాలను పుస్తకం రూపంలో రాశారు. దీనికి 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ అనే పేరు పెట్టారు. ఇందులోని కొన్ని కీలక అంశాలను రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రస్తావించారు. అవి.. చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి (కైలాష్ రిడ్జ్) వస్తున్నాయని నరవాణే రక్షణ మంత్రికి, ఎన్ఎస్ఏ (NSA) కి ఫోన్ చేసినా మొదట ఎవరూ స్పందించలేదని ఆయన తెలిపారు. చివరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ, 'పైవారితో' మాట్లాడి చెబుతున్నారని, ఆ తర్వాత ప్రధాని నుండి "మీకు ఏది సరైంది అనిపిస్తే అది చేయండి" అనే ఆదేశం వచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. అటువంటి క్లిష్ట సమయంలో రాజకీయ నాయకత్వం బాధ్యత తీసుకోకుండా నిర్ణయాన్ని సైన్యంపైనే వదిలేసిందని, ఆ సమయంలో తాను చాలా ఒంటరినయ్యానని నరవాణే ఆ పుస్తకంలో రాశారని రాహుల్ వెల్లడించారు.అయితే అసెంబ్లీ సమావేశాల్లో.. ఇంకా అధికారికంగా ప్రచురణ కానీ పుస్తకాల నుండి అంశాలను ఉటంకించడం నిబంధనలకు విరుద్ధమని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ తప్పుడు సమాచారంతో సైన్యం నైతిక ధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఈ వివాదం కారణంగానే సభా మర్యాదలను ఉల్లంఘించారనే కారణంతో ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలను సభ నుంచి సస్పెండ్ చేయడం గమనార్హం.

## సనాతన ధర్మంపై దాడులు సహించం

(మొదటి పేజీ తరువాయి)
'ఆర్ఆర్ ట్యాక్స్' కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు.

**హామీల అమలులో విఫలం..**
ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని నితిన్ నబీబ్ విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని చెప్పారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు.

**కేంద్రం నుంచి భారీ నిధులు..**
తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నితిన్ నబీబ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.5,400 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను కేంద్రం కేటాయించిందని చెప్పారు. రాష్ట్రంలో రెండు భారీ పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు.

**సనాతన ధర్మంపై దాడులను సహించం..**
రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉండటం శోచనీయమని నితిన్ నబీబ్ అన్నారు. ఆలయ భూముల ఆక్రమణలను అడ్డుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను బీజేపీ సహించదని హెచ్చరించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.

## సమ్మక్కసాగర్ ముంపుపై ఛత్తీస్‌గఢ్ అప్రమత్తం

**హైదరాబాద్, దీక్షప్రభ:** రాష్ట్రంలో గోదావరి నదిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ఇప్పుడు సరిహద్దు రాష్ట్రాల మధ్య చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రవహించే బ్యాక్‌వాటర్ (వెనక్కి తన్నే నీరు) వల్ల తమ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ముంపునకు గురయ్యే అవకాశం ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ స్థాయికి చేరుకున్నప్పుడు ఏయే ప్రాంతాలు జలమయం అవుతాయో తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం అవసరమని ఆ రాష్ట్ర జలవనరుల శాఖ నిర్ణయించింది.

**సర్వే వ్యయం రూ. 9.88 కోట్లు..**
ఈ అధ్యయనానికి అయ్యే ఖర్చును భరించాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వానికి ఛత్తీస్‌గఢ్ అధికారులు లేఖ రాశారు. ప్రాజెక్టు ప్రభావాన్ని అంచనా వేయడానికి చేపట్టే సర్వే కోసం సుమారు రూ.9.88 కోట్ల నిధులు అవసరమని అంచనా వేశారు. సరిహద్దుల నిర్ధారణ, బ్యాక్‌వాటర్ ప్రవాహ దిశ, ప్రభావితమయ్యే గ్రామాల గుర్తింపు వంటి కీలక అంశాలపై ఈ సర్వే సాగనుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసిన వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభిస్తామని ఛత్తీస్‌గఢ్ స్పష్టం చేసింది.

**పాత ఒప్పందాల అమలు..**
గతంలో సెప్టెంబర్ 22న ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల మధ్య జరిగిన భేటీలో కొన్ని కీలక ఒప్పందాలు కుదిరాయి. సమ్మక్కసాగర్ ప్రాజెక్టు వల్ల ఛత్తీస్‌గఢ్ భూభాగంలో మునిగిపోయే భూములు, ఆస్తులు, గ్రామాల పునరావాసానికి సంబంధించిన అన్ని ఖర్చులను తెలంగాణ రాష్ట్రమే భరించాలని ఆ ఒప్పందంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఆ నిబంధనల మేరకే సర్వే నిధులను ఛత్తీస్‌గఢ్ కోరుతోంది. ఈ అధ్యయన నివేదిక అందిన తర్వాతే ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి అనుమతులపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది.

## మణిపుర్ సీఎంగా ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** సుదీర్ఘ కాలం తర్వాత మణిపుర్ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పునరుద్ధరణ అయింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఆయనతో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మణిపూర్‌లో కొనసాగుతున్న రాష్ట్రపతి పాలనను ఎత్తివేస్తూ బుధవారం ఉదయం కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాలనా పగ్గాలు మళ్ళీ ప్రజాప్రతినిధుల చేతుల్లోకి వచ్చాయి.2023 మే నెల నుంచి మణిపుర్ రాష్ట్రం జాతుల మధ్య చెలరేగిన హింసతో అట్టుడికింది. శాంతిభద్రతల సమస్యల నేపథ్యంలో గతేడాది ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ తప్పుకున్న సమయం నుంచి నేటి వరకు రాష్ట్రం కేంద్రం నిఘాలో, రాష్ట్రపతి పాలన కింద కొనసాగింది. నలభై స్థానాలకు పైగా బలం ఉన్న కూటమికి నాయకత్వం వహిస్తున్న ఖేమ్‌చంద్ సింగ్, రాష్ట్రంలో శాంతి స్థాపనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు. నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.

## కాంగ్రెస్‌కు ఎదురే లేదు..

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ లకు డిపాజిట్లు కూడా రావని సీఎం రేవంత్ రెడ్డిజోస్యం చెప్పారు. ఇవాళ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పర్యటనలో భాగంగా గూడూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేసి, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా వివక్ష చూపడం లేదన్నారు. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లను పేదలకు ఇస్తామని చెప్పారు. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యతను తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు.

**బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు ఉందా..**
గత ప్రభుత్వం నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తిగా పక్కన పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నల్గొండ ప్రజలు విషపు నీరు తాగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని.. అదే సమయంలో దురదృష్టవశాత్తూ 8 మంది చనిపోయారని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు ఆగితే మామ అల్లుళ్లు దావత్‌లు చేసుకున్నారని ఆరోపించారు. నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు అసలు ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు.

**ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా..**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే.. జాతిపితకు నోటీసులు ఇస్తారా? అని ప్రశ్నిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలకు ఆయన జాతిపిత కావచ్చు.. కానీ ప్రజలకు ఆయనతో ఏం పని అని మండిపడ్డారు. నేరాలు, ఘోరాలు చేస్తే పోలీసులు ముసుగు వేసి పట్టుకుని వస్తారని.. హరీశ్ రావు, కేటీఆర్‌లను కూడా ముసుగు వేసి పట్టుకుని రావాల్సిందని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే తెలంగాణ జాతికి ఇచ్చినట్లుగా చెబుతున్నారని, అలా అయితే ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా అని ప్రశ్నించారు. వేల కోట్లు కొల్లగొట్టిన సొమ్ములో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అన్నీ అనుభవించారని.. కానీ తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా? అని ధ్వజమెత్తారు. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతారు కానీ.. కేసీఆర్ ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు'' అని సీఎం విమర్శించారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం..**
రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురు చూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం.

## టెలిఫోన్ ట్యాపింగ్ లో సంచలనం, ప్రణీత్ రావుకు డిమోషన్

**హైదరాబాద్, దీక్షప్రభ:** టెలిఫోన్ ట్యాపింగ్‌లో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. డీఎస్పీ హోదా రద్దుచేస్తు ఇన్ స్పెక్టర్ గా డిమోట్ చేసింది. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో మొదట అరెస్టయ్యింది ప్రణీత్ రావే అన్న విషయం తెలిసిందే. సీఐగా పనిచేస్తున్న ప్రణీత్ ను కేసీఆర్ ప్రభుత్వం యాక్సిలరేటెడ్ ప్రమోషన్ పద్దతిలో డీఎస్పీగా ప్రమోట్ చేసింది.2007 ఎస్సై బ్యాచ్ లో 300 మంది ఎంపికైతే ప్రణీత్ రావు ఒక్కడికి మాత్రమే అప్పటి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రమోషన్ ఇచ్చింది. ఈ విషయమై అప్పట్లోనే చాలా గొడవలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రణీత్ కు ప్రమోషన్ ఇచ్చేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన కారణంగానే ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా యాక్సిలరేటెడ్ ప్రమోషన్ ఇచ్చిందని అందరికీ అర్ధమైంది. ఎస్సైగా ప్రణీత్ 2016 అక్టోబర్ 24వ తేదీన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్నపుడు ఇన్ స్పెక్టర్ గా తర్వాత డీఎస్పీగా ప్రమోషన్ పొంది 2023, డిసెంబర్ 13 వరకు పనిచేశారు. యాక్సిలరేటెడ్ పద్దతి అన్నది మావోయిస్టుల ఏరివేత లేదా తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాలను అణిచివేసే కార్యకలాపాల్లో పనిచేసిన వారికి మాత్రమే ఈ పద్దతిలో ప్రమోషన్లు ఇస్తారు. ఎందుకంటే పై ఆపరేషన్లలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తారు కాబట్టి యాక్సిలరేటెడ్ పద్దతిలో ప్రమోషన్ ఇస్తారు. డీఎస్పీగా ప్రమోట్ అవగానే ప్రణీత్ ఆధ్వర్యంలోనే స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్ ఏర్పాటైంది. 2023లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వెంటనే ఎస్ఐబీ భవనంలో ట్యాపింగ్ కోసం ఏర్పాటుచేసిన పరికరాలన్నింటినీ తీసేశారు. భవనంలో కరెంట్ తీసేసి సీసీ కెమెరాలను ఆఫ్ చేసి, లాంగర్ రూములోని ల్యాప్ టాపులు, కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ ల్లోని డేటాలను ధ్వంసంచేయటంలో ప్రణీత్ రావే కీలకమని ట్యాపింగ్ ను విచారిస్తున్న స్పెషల్ ఇన్ వెస్టిగేషన్ టీమ్ గుర్తించింది. అందుకనే ప్రణీత్ పై చర్యలు తీసుకోవాలని సిట్ ఉన్నతాధికారులు హోంశాఖకు సిఫారసుచేశారు. ప్రణీత్ చేసిన పని టీఎస్ సీఎస్(కండక్ట్) రూల్స్, 1964లోని రూల్ నెంబర్ 3 ఉల్లంఘన కిందకు వస్తుంది. అందుకనే ప్రణీత్ ను సస్పెండ్ చేయాలని సిట్ సిఫారసుచేసింది. ఈ సిఫారసుతో ప్రణీత్ ను సస్పెండ్ చేయటం కాకుండా 10వ తేదీన పంజగుట్ట పోలీసుస్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు కాగానే అరెస్టు కూడా చేశారు. ఈవిషయాలన్నింటినీ పరిశీలించిన హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్ యాక్సిలరేటెడ్ పద్దతిలో అక్రమంగా ప్రమోషన్ పొందినట్లు నిర్ధారణ చేసుకున్న ఆనంద్ ప్రణీత్ రావు డీఎస్పీ హోదాను రద్దుచేసి ఇన్ స్పెక్టర్ గా డిమోట్ చేస్తు ఫిబ్రవరి 3వ తేదీన ఉత్తర్వులు జారీచేసింది.

## హైడ్రా కమిషనర్‌తో ఇక నేరుగా ఫోన్‌ఇన్

**హైదరాబాద్, దీక్షప్రభ:** భాగ్యనగరంలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పార్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న హైడ్రా, సామాన్య ప్రజలకు మరింత చేరువయ్యేందుకు మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుండటంతో, ఇప్పుడు ఫోన్ కాల్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించే 'ఫోన్‌ఇన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటి గంట వరకు ప్రజలు నేరుగా ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి తమ సమస్యలను విన్నవించుకోవచ్చు. సెలవు దినాల్లో మినహా, ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న నగర ప్రజలు ఎవరైనా 04029565750, 04029565759 అనే రెండు నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చు.

**ఫిర్యాదులు ఏ సమస్యలపై చేయవచ్చు**
ప్రధానంగా నగరంలోని చెరువులు, కుంటల ఆక్రమణలు, పార్కుల కబ్జాలు, రహదారుల ఆక్రమణలు మరియు ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజలు గళమెత్తవచ్చు. అంతేకాకుండా.. చెరువుల్లో యథేచ్ఛగా మట్టి పోయడం వంటి పర్యావరణ విధ్వంసక చర్యలపై కూడా ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకుని, సంబంధిత విభాగాల ద్వారా త్వరితగతిన విచారణ జరిపి చర్యలు చేపడతామని హైడ్రా భరోసా ఇస్తోంది. గతంలో ప్రజావాణి ద్వారా లేదా ఇతర మార్గాల్లో ఫిర్యాదు చేసినా, వాటిపై ఇప్పటికీ పరిష్కారం లభించని పక్షంలో.. బాధితులు ఈ ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ఆ ఫిర్యాదుల స్థితిగతులను అడిగి తెలుసుకోవచ్చు. తమ ఫిర్యాదు ఎందుకు పెండింగ్‌లో ఉంది? ప్రస్తుతం ఏ దశలో ఉంది? అనే అంశాలపై కమిషనర్ నేరుగా వివరణ ఇచ్చే అవకాశం ఉంది.

**కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించడానికే..**
నగర జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, సహజ వనరులను కాపాడేందుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని హైడ్రా భావిస్తోంది. ఆక్రమణల చెరలో ఉన్న భూములను విడిపించడంలో ప్రజలు ఇచ్చే సమాచారం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలోనే, కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించి, ఒక్క ఫోన్ కాల్‌తో వ్యవస్థను కదిలించేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై బాధ్యతాయుతమైన పౌరులుగా ఎక్కడ అక్రమ కట్టడాలు కనిపించినా, తక్షణమే హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరుతున్నారు.

## ఇద్దరికీ స్పీకర్ క్లీన్ చిట్ ..!?

(మొదటి పేజీ తరువాయి)
చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సంజయ్ పిటిషన్‌ను కొట్టేయగా.. ఈ వ్యవహారంలో ఇప్పటి దాకా 8 మంది ఎమ్మెల్యేలకు ఊరట లభించింది. ఇక దానం నాగేందర్, కడియం శ్రీహరి విషయంలోనే స్పీకర్ తన తీర్పును వెలువరించాల్సి ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచారు. వారిలో పది మంది ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), కాలె యాదయ్య (చేవెళ్ల), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్ర నగర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), సంజయ్ కుమార్ (జగిత్యాల) పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ వ్యవహారం తెలంగాణ హైకోర్టు, ఆ తర్వాత సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. పిటిషన్లపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో తాజాగా సంజయ్‌తో కలిపి 8 మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ప్రస్తుతం దానం నాగేందర్, కడియం శ్రీహరిల పిటిషన్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. వీరిలో దానం నాగేందర్‌కు ఇటీవల స్పీకర్ నోటీసులు ఇవ్వగా.. ఆయన అఫిడవిట్ ద్వారా తన నిర్ణయాన్ని తెలియజేశారు. తాను పార్టీ మారలేదని బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేయలేదని చెప్పారు. ఇక మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కూడా విచారణ నోటీసులు జారీ చేయగా.. నేడు విచారణకు హాజరు కానున్నారు.

**సుప్రీం సీరియస్**
పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు సీరియస్‌గా స్పందించింది. రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని నాలుగు వారాలకు వాయిదా వేసింది. నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకుంటామని స్పీకర్‌ను ఆదేశించడంత నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. కడియంపై కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకోవడానికి ఆటంకాలులేవు. విచారణ పూర్తవగానే నిర్ణయం తీసుకుంటారు. దానం నాగేందర్ కూడా ఇప్పటికే వివరణ ఇచ్చారు. ఆయన కూడా సాంకేతిక అంశాల ఆధారంగా తాను పార్టీ మారినట్లుగా బీఆర్ఎస్ భావిస్తోందని వాదించారు. అంటే ఆయనపై కూడా అనర్హతా వేటు వేయకుండా పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని ప్రకటించే అవకాశం ఉంది. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్నారన్న దానిపై సుప్రీంకోర్టు విచారణ జరపడంలేదు. బీఆర్ఎస్ .. స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదన్న దానిపైనే పిటిషన్ వేసింది. అదే అంశంపై విచారణ జరుగుతోంది. స్పీకర్ తదుపరి విచారణలోపు ఆ ఇద్దరిపైనా నిర్ణయం తీసుకుంటే.. ఇక ఆ కేసు విచారణ ముగిసిపోయినట్లే. స్పీకర్ నిర్ణయంపై అభ్యంతరాలు ఉంటే.. మరో పిటిషన్ ఫ్రెష్‌గా దాఖలు చేయాల్సి ఉంటుంది.

**వికృత క్రీడ: కేటీఆర్**
ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్నతీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కు కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమన్నారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్నతరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయిందన్నారు.

## పాతబస్తీ మెట్రోపై హైకోర్టు కీలక ఆదేశం

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనుల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జరిగిన ఒప్పందాల వివరాలను కోర్టు ముందు ఉంచాలని మెట్రో నిర్మాణ సంస్థను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఆదేశించింది. వారసత్వ కట్టడాల సంరక్షణ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన స్పష్టమైన సమాచారంతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. మెట్రో సంస్థ తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పనుల పురోగతిని వివరించారు. ఈ నిర్మాణ ప్రక్రియలో కేవలం 3 పురాతన కట్టడాలను మాత్రమే కూల్చివేయాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.

**కోర్టులో జరిగిన వాదనలు**
ప్రస్తుతం ఆస్తుల స్వాధీన ప్రక్రియ కొనసాగుతోందని ఏఏజీ వాదనలు వినిపించారు. చట్ట నిబంధనల ప్రకారమే ఆస్తుల సేకరణ పూర్తి చేస్తామన్నారు. కట్టడాల తొలగింపునకు సంబంధిత శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేశామని తెలిపారు. వారసత్వ కట్టడాల సంరక్షణ కమిటీని ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని పిటిషనర్ వాదనలు వినిపించారు. కమిటీ లేకుండా పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

## చందాలకి.. దందాలకి ఇక సెలవు

**ఖమ్మం, దీక్షప్రభ:** అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని అసమర్థులు.. ఇప్పుడు రంగురంగుల కండువాలు వేసుకుని మాయ మాటలతో వస్తున్నారు. గతంలో మనం ఒక వ్యక్తిని నమ్మి గెలిపించుకుంటే.. పాముకు పాలు పోసినట్లు అయ్యింది. ఆ పాము ఇప్పుడు విషం కక్కుతోంది అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. బుధవారం కల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో ఆయన ప్రసంగించారు.

**సొల్లు పురాణాలు చెప్తే సరిపోతుందా?**
వార్డుల్లోకి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. మీ దగ్గర ఎమ్మెల్యే లేడు, మంత్రి లేడు, పోనీ నిధులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి లేడు. మరి ఏముందని ప్రగల్భాలు పలుకుతున్నారు? ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు స్పష్టంగా చెప్పండి" అని సవాల్ విసిరారు. మభ్య పెట్టే మాటలు, సొల్లు పురాణాలు చెప్పి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తే కల్లూరు ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

**చందాలకి.. దందాలకి ఇక సెలవు**
గత ప్రభుత్వంలో సాగిన చందాల, దందాల రాజకీయాలకు ఈ గడ్డపై ఇక స్థానం లేదని మంత్రి స్పష్టం చేశారు. విపక్ష నాయకులు, వారి తొత్తులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారి అహంకారాన్ని అణిచివేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. "ఇది నా గడ్డ.. నా ఊరు. ఇక్కడ పుట్టి పెరిగిన వాడిగా చెప్తున్నా.. అభివృద్ధి చేసే సత్తా నాకుంది. చేతకాని వారు పగటి కలలు కంటున్నారు" అని పొంగులేటి ఎద్దేవా చేశారు.

**అసమర్థులకు బుద్ధి చెప్పే విప్లవం..**
20కి 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీఆర్ఎస్ అసమర్థతకు చరమగీతం పాడాలని మంత్రి పిలుపునిచ్చారు. నాయకులు రానక్కర్లేదని, ప్రజలే ఒక విప్లవంలా కదిలి హస్తం గుర్తుకు ఓటు వేసి విపక్షాల అడ్రస్ గల్లంతు చేస్తారని మంత్రి పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు.

## ఎబిఎన్ రాధాకృష్ణకు ఏపీ హైకోర్టులో షాక్

**ఏపీ బ్యూరో, దీక్షప్రభ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖపట్నంలో ఆంధ్రజ్యోతి సంస్థకు విలువైన భూములు కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛానల్‌కు 100 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఉచితంగా బదలాయించిన అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ భూమి బదలాయింపును సవాలు చేస్తూ విశాఖపట్నానికి చెందిన నక్క నమ్మిగ్రేస్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు గురువారం విచారించింది.విశాఖపట్నం సర్వే నంబర్ 70/1 & 70/2లో ఉన్న సుమారు 100 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆమోద్ పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు (రాధాకృష్ణ సంస్థ) కార్యాలయం నిర్మాణం కోసం ఉచితంగా కేటాయించాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నెంబర్ 492 (తేదీ: 12122025) ద్వారా భూమిని తక్షణమే బదలాయించాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇది రాష్ట్ర ప్రభుత్వ ల్యాండ్ అలాట్మెంట్ పాలసీకి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. జీవో ఎంఎస్ నెంబర్ 571 (14092012)లోని క్లాజ్-3 ప్రకారం ప్రైవేట్ కంపెనీలకు ఉచితంగా ప్రభుత్వ భూములు బదలాయించడానికి అవకాశం లేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ప్రైవేట్ సంస్థలకు ఉచితంగా భూములు కేటాయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఇది చట్ట విరుద్ధమని జడ శ్రవణ్ కుమార్ కోర్టులో స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న భూ బదలాయింపు చట్టాలు, విధానాలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఆయన వాదించారు.ఈ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీర సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ జీవోలను అనుసరించి ఇప్పటికే ఏమైనా సేల్ డీడ్ రాసారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అలాగే, ఏ చట్టం ఆధారంగా ప్రభుత్వం ఉచితంగా భూమి బదలాయించిందో వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది.ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఈ జీవో ఏ సందర్భంలో జారీ అయిందో పూర్తి వివరాలు తెలుసుకునేందుకు కొంత సమయం కావాలని కోర్టును కోరారు. దీనికి స్పందించిన హైకోర్టు, పూర్తి వివరాలతో ప్రమాణ పత్రం (అఫిడవిట్) దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.భూ బదలాయింపులకు సంబంధించిన చట్టాలు, నిబంధనలను ప్రభుత్వం తప్పనిసరిగా పాటించాల్సిందేనని స్పష్టం చేసిన ధర్మాసనం, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్ డీ



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్ఆధారిత, అల్ట్రాసౌండ్ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు. డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.

# నేటి నుంచే సామాజిక తనిఖీ బృందం



**నర్సింంహులపేట,దీక్ష ప్రభ:** ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో జరిగిన పనులపై నేటి నుంచే క్షేత్ర స్థాయిలో తనిఖీ చేపట్టనున్నట్లు ఎంపీడీవో పెనుగొండ రాధిక, ఎస్ఆర్పి రంజిత్ కుమార్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, డీఆర్పీలతో సామాజిక తనిఖీ బృందం సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని 22 గ్రామాల్లో 202425కి సంబంధించిన రూ.7కోట్ల 80 లక్షల 81వేల పనులపై గ్రామాల్లో డీఆర్పీలు 11మంది సమక్షంలో తనిఖీలు నిర్వహించి,ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో యాకయ్య, ఇన్చార్జి ఏపిఓ సట్ల నరేష్,ఈసీ సుమయ ఫరీన్,టిఏలు సావిత్రి, శ్రీను, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు




**నర్సింంహులపేట,దీక్ష ప్రభ:** మండలంలోని జయపురం గ్రామంలో రుక్మిణీ సమేత వేణుగోపాల స్వామి, సీతారామస్వామి ఆలయంలో ఏడు రోజుల పాటు సాగిన వార్షిక అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో బుదవారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు స్వామివారి ఊరేగింపు, మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించి, బ్రహ్మోత్సవా లను విజయవంతం చేశామని సర్పంచ్ నేలకుర్తి రేణుక అశోక్ రెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని పట్టబద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీలో బీజేపీ 11వ కౌన్సిలర్ అభ్యర్థి పద్మిని కి మద్దతుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కౌన్సిలర్ అభ్యర్థులను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు అయిన ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యపడుతుందని గుర్తు చేశారు. గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో చాలా చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం జరిగిందని, అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్లు అత్యధిక స్థానంలో గెలుపొంది సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని, బీజేపీ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి పద్మిని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మూగజీవాలకు వైద్య సేవలు అందించడం పూర్వజన్మ సుకృతం

- ప్రాక్టికల్ నాలెడ్జ్ తోనే సబ్జెక్టుపై సంపూర్ణ అవగాహన వస్తుంది
- జిల్లా పశు వ్యాధి నిర్ధారణ ఏడి డాక్టర్ కిరణ్ దేశ్ పాండే
- కల్లూర్ గ్రామంలో మెగా పశువైద్య శిబిరం

**కోటగిరి,దీ క్షప్రభ:** పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో పోతంగల్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం కోరుట్ల, వరంగల్ విద్యార్థులతో మంగళవారం ప్రత్యేక పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ రామి రెడ్డి,ఉప సర్పంచ్ దశరథ్, డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా పశు వ్యాధి నిరదరణ ప్రయోగశాల ఇంచార్జ్ సహాయ సంఛాలకులు డాక్టర్. కిరణ్ దేశ్ పాండే పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశువైద్య శిబిరం లో వైద్య నిపుణుల సమక్షంలో పశువుల అనేక రకాల జబ్బులకు, ఆరోగ్య సమస్యలకు, చర్మ వ్యాధి పరీక్షలు, పేడ పరీక్షలను చేశారు. గర్భకోశ నిపుణుల సమక్షంలో 20 పశువులకు గర్భ నిర్ధారణ చేశారు.85 గేదెలకు,ఆవు లకు , నట్టల నివారణ మందులను ఇచ్చారు. 299 పశువులకు వివిధ చికిత్సలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. పశు వైద్య కళాశాల విద్యార్థులకు క్షేత్రస్థాయిలో పశువులకు ట్రీట్మెంట్ అందించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గమనించవలసిన విషయాలపై సీనియర్ డాక్టర్ కిరణ్ దేశ్ పాండే అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్. కిరణ్ దేశ్ పాండే మాట్లాడుతూ.... పాడి రైతులకు పశు వైద్య శిబిరాలతో ఎంతో లాభం చేకూరుతుందని,ఇలాంటి ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మనకు బుక్ నాలెడ్జ్ ఎంత ఉన్నా ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉన్నప్పుడే సబ్జెక్టు పై పూర్తి అవగాహన వస్తుందని విద్యార్థులకు సూచించారు. మూగజీవాలకు మనం వైద్యం చేయటం మన పూర్వజన్మ సుకృతమని విద్యార్థులతో అన్నారు. మనుషులకు ఎంత సహాయం చేసినా గుర్తుంచుకునే రోజులు లేవని మూగజీవాలకు చేసే వైద్య సేవ వల్ల మనకు ఎంతో పుణ్యం లభిస్తుందని పశు వైద్య కళాశాల విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో జిపి సెక్రెటరీ ప్రతాప్,ఉప సర్పంచ్ దశరథ్,పోతంగల్ మండల పశువైద్యాధికారులు డాక్టర్ సురేష్ కుమార్,వెటర్నరీ కళాశాల, కోరుట్ల అధ్యాపక బృందం డా.జ్యోతి, డా.జగన్మోహన్, డా.దివ్య,డా వెంకటేష్, డా .చరిత, అసిస్టెంట్ డైరెక్టర్ డా. కిరణ్ దేశ్ పాండే,పశువైద్య అధికారి డా.సురేష్,నారాయణ,
లైవ్ స్టాక్ అసిస్టెంట్ సుధీర్, గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి, గోపాల మిత్రలు కొడిచర్ల నగేష్, సాయిలు, పశుమిత్ర రాజేష్,పశు వైద్య సిబ్బంది భూమేష్,సతీష్, భాస్కర్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు






- జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- రామచంద్రాపురం డివిజన్ లో రూ.40.70 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** మహా నగర అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ పరిధిలో రూ.40.70 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవనికి స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పలు ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. అందులో భాగంగా రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీ పరిధిలో ఉన్న సోమేశ్వర ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్, రామచంద్రపురంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డివిజన్లో అభివృద్ధి కొరకు నూతన మంజూరు, శ్రీనివాస్ నగర్ లో గాంధీ బాలవిహార్ పార్క్, ఓల్డ్ రామచంద్రాపురంలో మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ హెచ్ఎండిఏ,రాయసముద్రం చెరువులో మురికి నీరు మళ్లించాడనికి, రామచంద్రారెడ్డి నగర్ లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాకతీయ నగర్ కాలనీలో థీమ్ పార్క్ (హెచ్ఎండీఏ), కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తో కలిసి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. నగరం నలువైపులా విస్తరిస్తున్నందు వల్ల జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేశామని తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం, పలు శంకుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ప్రాంగణాల్లో ఎలాంటి కుల సంఘాల భవనాలు నిర్మించవద్దు

- బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్

**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** రామచంద్రాపురం పట్టణంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు
విచ్చేసిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పర్యటనలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో దాదాపు 40 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నం చేసిన బీజేపీ నాయకులు, స్థానికులను పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కుర్మసంఘం భవన నిర్మాణం వద్దంటూ బీజేపీ నాయకులు నరసింహ గౌడ్, పలువురు గ్రామస్తులు స్థానిక కార్పొరేటర్ అనుచరుల మధ్య వాగ్వివాదం పెరిగి తోపులాట జరగడంతో పోలీసులు రావడంతో సద్దుమణిగింది.



అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్, పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ..హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో కుర్మసంఘం భవనాన్ని నిర్మించటంపై మండిపడ్డారు. దేవాలయాల ప్రాంగణాల్లో కుల సంఘాల భవనాలను నిర్మించటం ఏమిటంటూ ప్రశ్నించారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కమ్యునిటీ భవనాన్ని నిర్మించాలని, ఇదే విషయంపై హెచ్ఎండిఏకు, జోనల్ కమిషనర్ కు, డిసికి వినతిపత్రాలు ఇవ్వడం కూడా జరిగిందని అన్నారు. మేయర్ ను అడ్డుకోవడం మా ఉద్దేశం కాదని, అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుదామని,అభివృద్ధి అవుతుంటే మాకు సంతోషమేనని అన్నారు.కానీ స్థానిక కార్పోరేటర్ ఒంటెద్దు పోకడలతో మేయర్ ను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని వాపోయారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# లైసెన్సులు, హెల్మెట్ లేకుంటే జరిమానా

## ఎస్ఐ మాలోత్ సురేష్




**నర్సింంహులపేట,దీక్ష ప్రభ:** లైసెన్స్ లేకుండా రోడ్లపైకి వాహనాలు నడిపితే రవాణా చట్టం ప్రకారం చలానాలు తప్పదని ఎస్సై మాలోత్ సురేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వంతడుపుల వద్ద వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులు లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారే వాహనాలు నడపాలని, మైనర్ల చేతికి వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది రవీందర్,యాకన్న,రమేష్, అజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి

## ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్

**నర్సింంహులపేట,దీక్ష ప్రభ:** గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని లోక్యతండ జిపి పరిధిలో మూడు తండాకు అదనపు రేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా సర్పంచ్ గుగులోతు రాజేందర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. జిపి పరిధిలోని మూడు తండావాసులు రేషన్ సరుకులు తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినందున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దస్రునాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, నాయకులు రమేష్, నరసింహ, జలంధర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# మనభూమి మన హక్కు

- 445 రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం, శివపురం గ్రామంలో ,తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మనభూమి మన హక్కు కార్యక్రమంలో నంది కొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని శివపురం గ్రామ 445 మంది రైతులకి రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీచేశారు.సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ.. రైతులందరూ సంతోషంగా ఉండాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం ఏవైతే తప్పులు చేసిందో వాటిని తొలగించి రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు తప్పులుంటే రికార్డులు ప్రకారం సరిచేసిఅందిస్తామన్నారు.అంతరం: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్ ) ద్వారా గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన మల్లెల పుల్లమ్మ రూ.117252/లు, ఎదురుపాడు గ్రామానికి చెందిన, బోయ శేషమ్మ కు రూ 68818/లు,శివపురానికి గ్రామానికి చెందిన, రహీంబి కి రూ.47617/లు,సింగరాజు పల్లె గ్రామానికి చెందిన, చంద్ర కళావతమ్మ కు రూ.65000/లు మంజూరైన చెక్కును లబ్ధిదారులకు మండల కూటమి నాయకులతో కలసి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జి నారపరెడ్డి,శివపురం సర్పంచ్ శేఖర్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ను ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కలిశారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా తెలంగాణకు విచ్చేసిన నితిన్ నబిన్ ను బుధవారం హైదరాబాద్ లోని శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్ ఫోర్ట్ లో స్వాగతించి, ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించిన్నట్లు అంజిరెడ్డి తెలిపారు.



## చిరంజీవి సినిమాలో 'ధురంధర్' హీరోయిన్

మన శంకర వర ప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీని గురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.



# గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే సీఎం కప్ లక్ష్యం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో ఘనంగా ప్రారంభమైన నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడలు



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో గల పాఠశాలల స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ 20252026 పటాన్చెరు నియోజకవర్గస్థాయి క్రీడలను క్రీడాజ్యోతి వెలిగించి ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తూ వారు అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నానని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి సంవత్సరం వివిధ క్రీడా అంశాలలో మైత్రి మైదానం వేదికగా జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని మండల స్థాయి క్రీడల్లో ఎంపికైన 400 మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు నాయక్, రాములు, సుధాకర్, విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంచాయతీ నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ!

- రూ.20 లక్షల వ్యయంతో నూతన భవనం
- మెరుగైన సేవలు అందిస్తాం
- తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి



**జహీరాబాద్,దీక్ష ప్రభ:** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని పిచెర్యాడి పాత తాండలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈజీ.ఎస్) నిధుల నుంచి సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు.గ్రామ సర్పంచ్ రామావత్ భీమి బాయి,భూమి అధికారులు గ్రామస్తులతో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అత్యాధునిక వసతులతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.శ్వేత, పంచాయతీ రాజ్ ఏఈ శశి కుమార్, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ చవాన్ చందర్,వార్డు సభ్యులు రవీనా సంజు రాథోడ్, రామావత్ హస్లీ బాయి,చవాన్ అనూష బాయి,రామావత్ నర్సిములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామావత్ మంగు,కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి రాథోడ్ గోపాల్,మద్రి మాజీ ఎంపీటీసీ గొల్ల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన గోకుల్ ఫంక్షన్ హాల్


- రూ.నాలుగు కోట్లతో, ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్ నిర్మాణం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న గోకుల్ ఫంక్షన్ హాల్ పనులు పూర్తయ్యాయని, అతి త్వరలో ప్రారంభించబోతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గోకుల్ నగర్ లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ ను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులు, విశాలమైన గదులతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కుల పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అతి త్వరలో ఫంక్షన్ హాల్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, రాజన్ సింగ్, జిహెచ్ఎంసి ఏఈ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి,సంక్షేమం మా తొలి ప్రాధాన్యత

- పటాన్ చెరు డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.ఒక కోటి ఇరవై ఒక్క లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రతి ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ, ఎంజీ రోడ్డు, నందన్ రతన్ ప్రైడ్ కాలనీలలో ఒక కోటి 21 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, వరద నీటి తరలింపు డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, యుజిడీలు, పార్కులతోపాటు కమ్యూనిటీ హాళ్లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com